

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి




## రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం

- జిల్లాలో నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ధి దారులకు పంపిణీ చేసిన
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

జగిత్యాల అర్బన్, జూలై 25,(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక బిఎల్ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 11,415 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

4




# ఖాతాల్లో జమకాని గ్యాస్ సబ్సిడీ

**పెద్దపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మూడు, నాలుగు మాసాలుగా వంట గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. గ్యాస్ డెలివరీ అయిన తర్వాత వారం, పది రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పథకం ఆరంభమైన తర్వాత కొద్ది రోజుల వరకు సబ్సిడీ సొమ్ము జమ అయినప్పటికీ మూడు, నాలుగు మాసాల నుంచి జమ కావడం లేదని చెబుతున్నారు.**

దీంతో లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తమ ఖాతాలను చెక్ చేసుకుంటున్నారు. సబ్సిడీ సొమ్ము జమ కాలేదని చెప్పడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది.

ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల సభ్యులకు నెల నెలా 2,500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకం ఉంది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆరంభించారు. అలాగే 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో గ్యాస్ సబ్సిడీ కోసం 2,01,996 కుటుంబాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది మార్చిలో 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకాన్ని ఆరంభిం చారు. కొన్ని రోజుల పాటు సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, మూడు, నాలుగు నెలల నుంచి సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని చెబుతు న్నారు.



## గురుకులం హాస్టల్‌లో విద్యార్థులకు ఎలుక కాటు

- సైదాపూర్ బీసీ బాలుర గురుకులంలో దారుణం
- గదిలో చొరబడి నలుగురిని కరిచిన ఎలుక

3 లో..

# అభిమానం అంటే ఇలా ఉంటుంది

**-బి,మల్లికార్జున్ దిక్షిత్ -ఫ్యామిలీ కౌన్సిలర్**



**జగిత్యాల, జులై25, ప్రజాజ్యోతిః** అభిమానం అంటే దీనికి ప్రేమ అనురాగం లాంటి పదాలు పర్యాయ పదాలుగా చెప్పుకోవచ్చు ఎందుకంటె అభిమాననికి కాస్త దగ్గరగా మ్యాచ్ అవుతాయి కాబట్టి తల్లితండ్రులకు పిల్లల మీద పిల్లలకు తల్లితండ్రులమీద అలాగే సోదర సోదరీమణుల మధ్య ఆలుమగల మధ్యఅభిమానం ఉంటుందివుండాలి ఉండితీరాలి ఇదే కాకుండా మనకు చదువు చెప్పే గురువుల మీద సినిమా యాక్టర్స్ మీద స్వతంత్ర యోధుల మీద రాజకీయ నాయకుల మీద మనకు జీవితంలో సహాయపడిన వారిమీద అభిమానం ఉండచ్చుఅలాగే ప్రతి మనిషికి వారి మతం మీద తో పాటు వారు నివసిస్తున్న దేశం ప్రజల మీద కూడా అభిమానం వుండాలిమతం ఏదయినా అన్ని మతాల ప్రజల%శీ%దరు కలసి మెలసి సుఖశాంతులతో వుండాలని మన గ్రంధాలు చెపుతున్నాయిఎందుకంటె ఏ మనిషయినాఏమతానికిఏదేశానికిచెందినవాడైనాఅందరికిఅన్నిశరీ రావయాలుఒకేలావుంటాయిహిందువులకు ఒక కన్ను ఎక్కువగాను లేదా క్రిస్టియన్స్ కి ఒక చెయ్యి లేదా ముస్లిమ్స్ కి ఒక కాలు ఎక్కువగా పెట్టలేదు దేవుడి దృష్టిలో మనుషులంతా ఒక్కటే మతాలు కులాలు మనం ఏర్పాటు చేసుకున్నవి నిజానికి ఒకరి మధ్య ఒకరికి అభిమానం వున్నప్పుడు ఈ మతాలు కులాలు ఎవర్ని ఏమి చేయలేవుజంతు హింసే తప్పు అని భావించే కొన్ని మతలున్నప్పుడు ఒక మనిషి సాటిమనిషికి హాని కలిగించటం చంపడము ఎంత తప్పు మనలో ఐకమత్యం లేనందువలనే కొన్ని వందల సంవత్సరాలపాటు విదేశీయులు ఈ దేశాన్ని పాలించారు. నిజానికి మన దేశంలో ఉన్న సంపద సంస్కృతి ఏ దేశానికి లేవు ఇప్పటికి కొన్ని దేశాల్లో మనల్ని మన ఇంటిపేరుతో గుర్తించారు అలాగే ఏ మతం వారు ఈ దేశంలో నివసిస్తున్న వారందరూ ఇండియన్స్ గానే గుర్తించబడాలి తరువాతే మతం బాషా తెలివి లేని జంతువులే అభిమానంగా ఉంటాయి మరి తెలివితేటలు ఆలోచించే శక్తి ప్రేమించే మనసు కష్టసుఖాలు సమానంగా అనుభవించే మానవులం సాటి మానవుల పట్ల ఎంత అభిమానంగా వుండాలి మీరెఆలోచించండి.

బి. మల్లికార్జున దీక్షిత్
ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్
సెల్ 91333 20425

# సామాన్యుడి ఆత్మ గౌరవం రేషన్ కార్డు

- పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత సర్కార్
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,జూలై 25,(ప్రజాజ్యోతి):** రేషన్ కార్డు అనేది సామాన్యుడి ఆత్మ గౌరవం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శుక్రవారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి కొడిమ్యాల,మల్యాల మండలంలో నూతనంగా మంజూరైనా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పాలించి కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక రేషన్ కార్డులను ప్రజలకు నిరంతరం జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని,గత సర్కార్ పది సంవత్సరాల కాలంలో ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించిన పాపాన పోలేదని,ప్రస్తుతం చొప్పదండి నియోజక వర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ అప్పటి సర్కార్ అందించిన సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నిటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్,మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్,చొప్పదండి ఏయంసి చైర్మెన్ కొత్తూరి మహేష్,మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్లు రాజనర్సింగరావు,రవీందర్ రెడ్డి,తహసిల్దార్ కిరణ్,ఎంపీడీఓ స్వరూప,పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసిన మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల అర్బన్, జూలై 25,(ప్రజా జ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం చల్గల్ క్లస్టర్ లోని చల్గల్ మొరపెల్లి బాలపెల్లి పొరండ్ల గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో శుక్రవారం రోజున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కోసం దిశ నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఏయంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్ నాయకులు కమలాకర్ రావు ఎల్లా రాజన్న నలువల తిరుపతి గంగారావు రాజ్ రెడ్డి మహేష్ ప్రమోద్ మారుతి లింగారెడ్డి బాలే చందు షఫీ హర్షిత్ ప్రభు గంగరాజం మహేష్ పెండం శ్రీనివాస్ ముత్యం గంగాధర్ దర్శన్ గంగరాజం బాలు శ్రీనివాస్ లింగన్న పులిశెట్టి శ్రీనివాస్ సురేష్ ముద్దం మల్లేష్ గౌడ్ రాము పవన్ అశోక్ గంగరాజం దుబ్బ రాజు మల్కవ్వ రాజా గంగు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం వ్యాపారులకు అవగాహన సదస్సు



**కోరుట్ల,జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః** మెట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాసవీ కళ్యాణ భవనంలో కోరుట్ల పట్టణ స్వర్ణకార సంఘం వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇటీవల సూర్యాపేట జ్యువెలరీ షాపులో జరిగిన దొంగతనం గురించి వివరించారు. దొంగతనాల పట్ల కోరుట్ల పట్టణంలో ఉన్న జ్యువెలరీ షాపు నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించి, సలహాలు, సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా సెక్యూరిటీ బాగుంటేనే వ్యాపారం అంతా బాగుంటుందని అన్నారు. దొంగతనాల నియంత్రణకు ప్రతి ఒకరు సహకరించాలని కోరారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ప్రజాజ్యోతి దినపత్రిక అర్బన్ రిపోర్టర్

**జగిత్యాల,జులై 25, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని నవ దుర్గ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజయ్య 82 సంవత్స్రాల పేషెంట్ కి ఓ పాజిటివ్ అవసరం ఉండగా. ప్రజా జ్యోతి అర్బన్ రిపోర్టర్ అయిన నామ్ శంకర్ ను వారు సంప్రదించగా వెంటనే హాస్పిటల్ కి వెళ్లి వారికి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నామ్ శంకరును పేషంటు బంధువులు అభినందించారు. శంకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 15 సార్లు రక్త దానం చేశాను యువత రక్తదానం చేయుటకు ముందుకు రావాలని అన్నారు.




## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల,జులై 25, (ప్రజాజ్యోతి):** జగిత్యాల మండలంలోని కల్లెడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు.అనంతరం పాఠశాల కిచెన్‌ను పరిశీలించి, వంటగదిలో శుభ్రత, ఆహార నాణ్యతపై దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాము , ఎంఈఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు నూతన భవనాలను నిర్మించాలి

**పరిశుభ్రత పై నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి**

**జమ్మికుంట, జూలై25( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ లో ఉన్న బి సి గురుకుల విద్యాలయాలను, సంక్షేమ హాస్టళ్లలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గంలో నడుస్తున్న మహాత్మ జోతిరావు పూలే గురుకుల హాస్టళ్లు అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో నడుస్తున్నాయని అన్నారు. గురువారం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు 11 మంది కి ఎలుకలు కొరకడం దురదృష్టకరం అని అన్నారు. . నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్ష కాలం సందర్భంగా రగ్గులు బెడ్స్ ఇవ్వాలని కోరారు. గురుకులలో ఫుడ్ పాయిజన్ లు జరగడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, గురుకులాలు అపరిశుభ్రంగా ఉండడంవల్ల ఎలుకలు హాస్టల్లోకి వచ్చి విద్యార్థులకు కాట్లు వేస్తున్నాయని, గురుకుల విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని వారి ప్రాణాలతో ప్రభుత్వం అధికారులు చెలగాటం ఆడుతున్నారని, వీణవంక, సైదాపూర్ మండలాల మహాత్మ జోతిరావు పూలే గురుకుల సంక్షేమ హాస్టళ్లకు నూతన



భవనాలను నిర్మించాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాలను నిర్మించాలని,లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, నాయకులు గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**-పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు**

**జమ్మికుంట, జూలై25 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణీ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన కానుక గా 20వేల సైకిళ్ళు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారే అని, వారి తల్లిదండ్రులు ఎక్కువగా వ్యవసాయ కూలీలే అని, పిల్లలకు రవాణా సౌకర్యాలు ఉండవని, పిల్లలను స్కూల్లో దింపడానికి కూడా వారికి టైం ఉండదని, దీంతో పిల్లలు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ స్కూల్ వెళ్ళాల్సి వస్తుంది అని బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంగ్రామ పాదయాత్రలో గుర్తించి వారికి సైకిళ్ళు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచడానికి ప్రతి సంవత్సరం బండి సంజయ్ వచ్చే నెలలో నర్సరీ నుంచి ఆరవ తరగతి చదివే పిల్లలకు స్కూల్ బ్యాగ్ తో పాటు ఆరు నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ కిట్టు, స్టీల్ వాటర్ బాటిల్ ఇవ్వనున్నట్లు తెలిపారు, సైకిళ్ళు అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ... తమ



బాధను అర్థం చేసుకొని ఎంపీ బండి సంజయ్ సైకిల్ ఇవ్వడం వలన స్కూల్ కి టైం కి వచ్చి చదువుకొని మంచి మార్కులు సాధించి బండి సంజయ్ పేరు కాపాడుతామని తెలిపారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బల్మూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రాసమల్ల కుమార్, బూత్ అధ్యక్షులు ఎనమండ్ల రామస్వామి, విజిగిరి రవిందర్, శ్రీవర్ధి ప్రవీణ్, అఖిల్, సిలివేరు రాజు, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం హాస్టల్ లో విద్యార్థులకు ఎలుక కాటు

**-సైదాపూర్ బీసీ బాలుర గురుకులంలో దారుణం**

**-గదిలో చొరబడి నలుగురిని కరిచిన ఎలుక**





**జమ్మికుంట, జూలై25 ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థి పై లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చదివిస్తున్నారు. అయిన ప్రతినిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్, మరోపక్క విషపురుగులకాటులువిద్యార్థులనుఇబ్బంది గురిచేస్తోంది.తాజాగా హుజురాబాద్ పట్టణంలో అద్దె భవనం లో కొనసాగుతున్న సైదాపూర్ కి చెందిన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుక కాటు వేసిన ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం ఓ గదిలో ఎలుక చొరబడి నలుగురు విద్యార్థులను కొరికింది. ఈ విషయం ఉదయం పాఠశాలకు వచ్చిన ప్రిన్సిపాల్ కి విద్యార్థులు తెలియజేయడంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స ప్రిన్సిపాల్ రాణిని చేయించమని అన్నారు. పాఠశాల ఆవరణలో రైస్ మిల్లు ఉండడం వల్ల అపరిశుభ్ర వాతావరణంతో ఎలుకల తీవ్రత ఎక్కువైందని అన్నారు. ఈ క్రమంలో పాఠశాలలో ఎలుకలు తిరుగుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై ప్రిన్సిపాల్ రాణిని వివరణ కోరగా నలుగురు విద్యార్థులను ఎలుక కొరికిందని, వారికి చికిత్స చేయడంతో పాటు ఆ గదిలో ఉన్న అందరి విద్యార్థులకు చికిత్సలు చేయించామని తెలిపారు. ఎలుకల నివారణ కోసం బోన్లను, వలలను ఏర్పాటు చేశామని చుట్టుపక్కల చెత్తాచెదారం నిండి రైస్ మిల్లు ఉండటంతో ఎలుకలు వస్తున్నాయని ఆమె తెలిపారు.

## మంగళపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**చొప్పదండి, జూలై 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. లబ్ధిదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ ఇంచార్జి గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగామండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మంగళపల్లి గ్రామాభివృద్ధికి పాటుపడతామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎవన్ రెడ్డి, బదుగు నరేష్, బదుగు పద్మ ,నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, కదారి శంకర్, చుప్పశ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఈర్ల స్వామి, తోడేటి డేవిడ్, రవీందర్ రెడ్డి, సత్తు శ్రీనివాస్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, కొట్టె చందు, నూనె చందు, బల్మూరి సత్యనారాయణ రావు, బొడిగె తిరుపతి, తోడేటి విద్యాసాగర్, దుంపల ఐలేందర్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

**చొప్పదండి, జూలై 25(ప్రజా జ్యోతి):**



జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ఇటీవల బంగారు పతకం సాధించిన చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలుర) విద్యార్థిని ఏ. సౌమ్యను శుక్రవారం పలువురు అభినందించారు. జూనియర్ విభాగంలో సౌమ్య(పదో తరగతి) జాతీయస్థాయి పోటీలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి మోహన్ కూడా సౌమ్యను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ కరాటే సంబంధమైన తైక్వాండో పోటీలలో అమ్మాయిలు జాతీయస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ కమిటీ నేతకు పరామర్శ



**చొప్పదండి, జూలై 25( ప్రజా జ్యోతి):** చొప్పదండి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ పాముల రమణ తండ్రి నరసయ్య మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే పేరెంట్స్ కమిటీ సభ్యులు మానకొండూరు మండలం పచ్చనూరుకు వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. రమణను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి శేఖర్, వైస్ చైర్మన్ సంబోజి సునీల్, జనరల్ ఆర్గనైజేషన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజెఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం




**జగిత్యాల టౌన్, జూలై 25,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లోని బిఎల్ఎన్ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యుజెఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేష్, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు గోపాటి నరేందర్ రావు, మాకు రాజలింగం, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు మాణిక్యం గంగాధర్, బొల్లం అజయ్ కుమార్, శ్రవణ్ కుమార్, భోగ సాగర్ ఉన్నారు.

## లలితామాత ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు





**జగిత్యాల రూరల్, జులై 25 ,ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆ శ్రీ చక్రాలకు అడబిడ్డలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

**చొప్పదండి, జూలై 25(ప్రజా జ్యోతి):** జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ఇటీవల బంగారు పతకం సాధించిన చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) విద్యార్థిని ఏ. సౌమ్యను శుక్రవారం పలువురు అభినందించారు. జూనియర్ విభాగంలో సౌమ్య(పదో తరగతి) జాతీయస్థాయి పోటీలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి మోహన్ కూడా సౌమ్యను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ కరాటే సంబంధమైన తైక్వాండో పోటీలలో అమ్మాయిలు జాతీయస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,జూలై 25, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ 23,24,25వ వార్డులో శుక్రవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 30 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశాం ప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలి మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణం అభివృద్ధి.పట్టణ పరిశుభ్రత అభివృద్ధి విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ప్రజలు తదితరులు



పాల్గొన్నారు.

# రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం

**జిల్లాలో నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**





**జగిత్యాల అర్బన్, జూలై 25,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక బిఎల్ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 11,415 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఆశించిన మేర జరగలేదని ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందని అన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు. దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల్ మేరకు శుక్రవారం రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని, ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎపి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు**



**జగిత్యాల టౌన్, జులై 25, ప్రజాజ్యోతి:** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు గురువారం పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా కోరుట్ల లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ కేజీబీవీ మోడల్ స్కూల్ లో సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మరియు మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేరేలా మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రాతినిధ్యం చేశారు త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని వారన్నారు కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తించే విధంగా పి ఆర్ టి యు టి ఎస్ పోరాడుతుందిని అని ఆన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ నవీన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధీర్ రాష్ట్ర కార్యదర్శిలు దామోదర్ నరహరి ఆంజనేయులు మండల నాయకులు శశాంక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## థర్డ్ ఐ సెక్యూరిటీ సొల్యూషన్

### సర్వీసెస్ ప్రారంభోత్సవం

**కోరుట్ల జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల పట్టణంలోని టీచర్ క్లబ్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన థర్డ్ ఐ సెక్యూరిటీ సొల్యూషన్ సర్వీసెస్ ను జగిత్యాల జిల్లా జమాతే ఉల్మా అధ్యక్షులు ముఫ్తి మజర్ ఖస్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్డ్ ఐ సెక్యూరిటీ సొల్యూషన్స్ సర్వీసెస్ నిర్మహకులకు అభినందనలు తెలిపారు. థర్డ్ ఐ సెక్యూరిటీ సొల్యూషన్స్ సర్వీసెస్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థర్డ్ ఐ సెక్రటరీ సొల్యూషన్ అధినేత షా ఖాన్,అమెర్ ఖాన్,ముక్రం బైగ్,షాహీం, అక్బర్, మోబిన్, వాజిద్, జుబేర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణ మాస వేడుకలు ప్రారంభం

**కోరుట్ల,జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అమ్మవారికి గాజులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, పురుషోత్తం, కోటగిరి మహేష్, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపేరంబదూరి శ్రీనివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత



**కోరుట్ల,జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరుట్ల మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 16 వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వార్డులో ఇంటింటా తిరుగుతూ ఇంటి పరిసరాల్లో ఉండే వస్తువులలో నీటి నిల్వలను తీసివేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో ఇంట్లో ఉన్న పాత వస్తువులలో వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. వాటి వల్ల అనేక వ్యాధులు వ్యాప్తిస్తాయని వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడాలని కోరారు. కూలర్లు, కొట్టిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, ఇతర నీటి నిలువ ఉండే వస్తువులను ఇంట్లో ఉండకుండా చూడాలని, వాటిలోని నీటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్, ఆర్పీ పావని, ఆశా వర్కర్ కంబ రాధిక, బలిజ శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### - పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు

**కోరుట్ల,జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. గురువారం పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా కోరుట్ల లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,సోషల్ వెల్ఫేర్ స్కూల్ , బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ కేజీబీవీ మోడల్ స్కూల్,ల లో సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మరియు మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేరేలా మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రాతినిధ్యం చేశారు త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని అన్నారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తించే విధంగా పిఆర్టియుటిఎస్ పోరాడుతుందిని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్, నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, వెంకట్ సుధీర్?శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శిలు దామోదర్, నరహరి, ఆంజనేయులు, మండల నాయకులు శశాంక్, శేఖర్ , యూసుఫ్ అలీ, సైఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల్ అర్బన్, జులై 25, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలో బిఎల్ఎన్ గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ రూరల్ మండలానికి చెందిన ప్రజలకు నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, ఎమ్మార్వో లు రామ్మోహన్,శ్రీనివాస్,సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి,నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో లు రమాదేవి,విజయ లక్ష్మీ,సీనియర్ నాయకులు గిరి నాగభూషణం, కోలుగురి దామోదర్ రావు,గడ్డం నారాయణ రెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,రౌతుగంగాధర్,ములసపు మహేష్,తాజా మాజీ సర్పంచులు,ఎంపిటిసి లు, నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణప్రాసనకు పెరుగుతున్న అపూర్వ స్పందన

### స్వర్ణ ప్రాసనతో అనేక ప్రయోజనాలు

### డాక్టర్ గంప లక్ష్మీ నరేష్

**కోరుట్ల,జులై 25 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా స్వర్ణపాసన సెంటర్ ను ప్రారంభించినట్లు డాక్టర్ గంప లక్ష్మీ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడుతూ స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారని, ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారని తెలిపారు. స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు, జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని, శారీరక బలం సత్వను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని అన్నారు. శరీర కణజాలాలను పునరుజ్జివింప చేస్తుందని, తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని, వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించగా స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు ఇట్టి స్వర్ణప్రాసన వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. తరచూ జలుబు, దగ్గు బారిన పడటం, జీర్ణక్రియ అస్వస్థలు, ఇమ్యూనిటీ తగ్గడం, ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం, మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు. ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని, కావున స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు తెలియజేశారు. స్వర్ణ ప్రాసన వలన అనేక లాభాలు ఉన్నాయని, గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వారని, ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్లీ ఇట్టి స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున కోరుట్ల, జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొవాలని, మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు, జలుబుల నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాసన వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసిన తహసిల్దార్ జగదీశ్వర్ రావు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 25

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు తహసిల్దార్ జగదీశ్వర్ రావు ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులను శుక్రవారం రోజున విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శంకర్ వార్డెన్ సత్యనారాయణ వసతిగృహం సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**హుజురాబాద్, జూలై 25, ప్రజా జ్యోతి :** ఈనెల 27న పట్టణంలోని మన సురక్ష ఆసుపత్రిలో ఏవిస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తొగరు విద్యాసాగర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వెరికోస్ వేయిన్స్, కాళ్లు వాపు, మంట, దురద, కాళ్లలో రంగు మారటం, నరాలు ఉబ్బటం, కాళ్లలో పుండ్లు ఏర్పడడం, బరువెక్కడం వంటి సమస్యల పై పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్య వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఎలాంటి కోతలు, కుట్లు లేకుండా చికిత్స నిర్వహిస్తారని చెప్పారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, అధునాతన లేజర్ చికిత్స నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గొల్లపల్లి శివారులో పోలీసుల వాహన తనిఖీలు

### డ్రైవర్లకుడ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు



**ఎల్లారెడ్డిపేట, జులై:25(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి శివారు ప్రాంతంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ లు రాహుల్ రెడ్డి,మలోతు తుకారాం నాయక్ ల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.వాహనాలు నడిపే వారికి బ్రీత్ ఎనలైజర్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ లు వాహనదారులు మద్యం త్రాగి వాహనాలు నడుప రాదని, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్,పొల్యూషన్ పత్రాల తోపాటు డ్రైవింగ్ లెసైన్సు తప్పకుండా కలిగి వుండాలని తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని ,తల్లిదండ్రులు మైనర్లకు బైక్ ఇవ్వరాదని సూచించారు.ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు చెందిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం




**జమ్మికుంట, జూలై25( ప్రజాజ్యోతి ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. కౌశిక్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ విషయం లో ముఖ్యమంత్రి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ శ్రేణులు నిరసనకు దిగారు. కౌశిక్ రెడ్డికి వ్యతిరకంగా నినాదాలు చేశారు. ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటా అని నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి గెలిచి, ఇప్పుడు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

### ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి



**కాటారం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 25** :ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రం లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందని అన్నారు.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు కె.విశ్వనాథ్, టి. రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, ఐతా బాపు,పులిపాక రవీందర్, సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్, కొంద గొర్ల గట్టయ్య,అక్కల బాపు, రామిల్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఅకస్మిక తనిఖీ చేసిన హెల్త్ డైరెక్టర్.



**ఎల్లారెడ్డిపేట, జూలై: 25 (ప్రజా జ్యోతి )** రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ఇల్లంత కుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ప్రజారోగ్యం మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ బి రవీంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆరుపడకల ఆసుపత్రిని సందర్శించారు.ఆసుపత్రిలో పాముకాటుకు మందులు అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులనునిలువ ఉండేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ను ఆదేశించారు.అనంతరం జిల్లా జనరల్ గవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించిన హెల్త్ డైరెక్టర్ మందులనిల్వలను పరిశీలించినారు. ఆసుపత్రిసూపరిండెంట్ మరియు ఆర్ ఎం ఓ లతో ఆసుపత్రిలో నిర్వహించే సీజనల్ డిసీస్ లపై సమీక్షించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో భాగంగా సిరిసిల్ల జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఫైరు, వేస్ట్ మేనేజ్మెంట్, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ సరి అయిన సమయంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవలెననీ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ సూచించినారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డి ఎం అండ్ హెచ్ ఓ తో పాటు ప్రోగ్రాం ఆఫీసర్లు సీజనల్ డిసీస్ ల పై మరియు ఇతర అన్ని ఆరోగ్య కేంద్రం పథకాలపై లక్ష్యాలను సాధించవలసిందిగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత , డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ అంజలి, డాక్టర్ అనిత , డాక్టర్ రామకృష్ణ , మరియు డిప్యూటీ డెమో రాజకుమార్, డిపిఎమ్ఓలు సిహెచ్ శ్రీనివాస్, సురేష్, దేవి సింగ్, హెచ్ ఈ ఓ లింగం ,బాలయ్య మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నానో ఎరువులపై అవగాహన సదస్సు




**కోనరావుపేట:జూలై.25(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ భారతీయ రైతాంగ సహకార సంస్థ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్, నానో డీఏపీపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో రైతులతో పాటు వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇఫ్కో సంస్థ అభివృద్ధి చేసిన నానో యూరియా ద్రవం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది అని అన్నారు యూరియాకు బదులుగా నానో యూరియా వినియోగం వల్ల రైతులకు ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని సూచించారునానో కణాలు మొక్క కణాల లోపలికి సులభంగా ప్రవేశించి, అవసరమైన నత్రజనిని అందించడమే కాకుండా, మొక్కల వృద్ధిని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఐదు వందల మిల్లీ లీటర్ల నానో యూరియా సీసా నలభై ఐదు కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానమైన నత్రజనిని సమర్థవంతంగా అందిస్తుందని, తద్వారా యూరియా వినియోగం గణనీయంగా తగ్గుతోందని తెలిపారు.నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు సగటున ఎనిమిది శాతం వరకు పెరిగే అవకాశముందని పరిశోధనలు తెలుపుతున్నారని వెల్లడించారు. ఇది పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని నేల గాలి నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇఫ్కో మేనేజర్ డి నరేష్ విస్తరణ అధికారులు జె రమేష్ ఎ సహజ బి హేమాజీ, ఎన్ శ్వేత ఎల్ స్రవంతి ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ బి రాజు ప్యాక్స్ సీఈవోలు ఎరువుల డీలర్లు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ రూరల్,జులై 25 ,ప్రజాజ్యోతి:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటాలని బిజెపి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో ఓకల్యాణ మండపంలో మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయక చతికల బడిందని అటు గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజల చేత ప్రభుత్వానికి దూరం అయ్యిందన్నారు,ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని నాయకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను బూటకపు హామీలను ప్రజలకు తెలపాలని సూచించారు,ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు మెంబర్ నుండి జెడ్పిటిసి దాకా కరీంనగర్ రూరల్ మండలంలో జెండా ఎగరేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునిగంటి కుమార్,రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,మహేందర్,శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, రమేష్,శివరామకృష్ణ,రమేష్ యాదవ్, గోపాల్,సృజన్, సునీల్,సంజీవ్, శ్రీనివాస్, మాధవ్,అమరేందర్ రెడ్డి,రమేష్, రాజు,ప్రదీప్ రెడ్డి, ఆంజనేయులు, అజయ్, వినయ్ హరీష్ నగేష్ శ్రీనివాస్ గౌడ్ మారుతి కనకయ్య రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్,వెంకటేష్ అభిలాష్ ,సచిన్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు

**ఎన్నికలకు వెళ్లాలంటే జంకుతున్న కాంగ్రెస్ - కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది.**

**తెలంగాణా కు బిఆర్ఎస్ యే శ్రీరామ రక్ష- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చొప్పదండి, జూలై 25(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భరోసానిచ్చారు.శుక్రవారం చొప్పదండి మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన పట్టణ,మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ జెండా ఎగురా వేసి, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని,వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం



చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్నారు.కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని చెప్పారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్దం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు.కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణలకు సూచించారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో చొప్పదండి మండలంలో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సమిష్టి గా కలసికట్టుగా పని చేయాలని ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




**ఎల్లారెడ్డిపేట: జూలై 25 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని రవి కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండగా ఆయనను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు గతంలో కొలకాని రవి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు పార్టీలో మంచి పేరు ఉన్న రవి అనారోగ్యం పాలు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు పార్టీ పరంగా తప్పకుండా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండే శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ దండు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఫీవర్ సర్వే



**కోనరావుపేట:జూలై.25(ప్రజా జ్యోతి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోనరావుపేట మామిడిపల్లి నిజామాబాద్, కొలనూరు గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించి టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా ఉండాలని తెలిపారు ఇంటి పరిసరాల పరిశుభ్రత,దోమ కాటు నుండి రక్షణ కొరకు దోమ తెరలను వాడాలని అవగాహనా కల్పించరు ఈ కార్యక్రమంలో డా:వేణుమాధవ్ మండల వైద్యాధికారి సిహెచ్ఓ కృష్ణ మూర్తి, వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు


## జేఈఈ నీట్ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ఎల్లారెడ్డిపేట :జులై 25(ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం, దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ అకాడమీ పేరుతో జేఈఈ, నీట్ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను ప్రారంభించినారు.,విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని తెలిపారు. పదో తరగతి తరువాత విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు తదనంతరం దుమల గ్రామానికి అనుకొని ఉన్న తురక కాశి కాలనీలో వెళ్లి అక్కడ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి అక్కడ ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాళ్లకి మట్టి కొరతా ఉందని చెప్పడంతో సంబంధిత అధికారులకు మట్టి సమస్య రాకుండా చూడాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, షకీల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# పుస్తకాల డంపు సీజ్

## -ఎంఈఓ కృష్ణ హరి



**ఎల్లారెడ్డిపేట, జూలై 25 (ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఓ ఇంట్లో పుస్తకాలను నిబంధనలకు విరుద్ధంగా డంపు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఎంఈఓ కృష్ణ హరికి ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు. కాగా డంపు చేసిన ఇంటిని సీజ్ మీడియాకు ఎంఈఓ కృష్ణ హరి స్పష్టం చేశారు. గతంలో పలుమార్లు నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలను అమ్మితే స్వయంగా తమకు గానీ, మీడియాకు గాని వెల్లడించాలని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి**

**జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 25:** విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గుర్తు చేశారు. సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్, స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని, హై స్కూల్ లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి, అంగన్ వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని , ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు. ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టు లలో చాలా మంది వెనుకబడి ఉన్నారని , ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లంచం డిమాండ్ చేసిన పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగింపు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జూలై 25:** లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు, లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినెట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది హనుమంతు, లావణ్య లను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

# నిరుపేద విద్యార్థికి అండగా నిలిచిన డీఎస్పీ కిషోర్ కుమార్

**రూ.30వేల ఫీజు మాఫీ చేయించిన డీఎస్పీ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), జూలై 25:**నిరుపేద విద్యార్థికి డీఎస్పీ ఎదుల్ల కిషోర్ అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా కాజీపేట్ విష్ణుపురికి చెందిన తూముల ఆదిత్య రామ్ అనే పేద విద్యార్థికి ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి చదువుతున్నాడు. అతనికి బట్టుపల్లి కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదవ తరగతిలో సీటు వచ్చింది. ఇతను ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యను అభ్యసించాడు. 9వ తరగతి టిసి అవసరం ఉండగా, సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తమకు 30 వేల రూపాయల ఫీజు ద్యూ ఉన్నాడని, ఫీజు చెల్లిస్తేనే టిసి ఇస్తామని చెప్పడంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులు డీఎస్పీ ఎదుల కిషోర్‌ను ఆశ్రయించి విషయాన్ని వివరించారు. సకాలంలో టీసీ ఇస్తనే కేంద్రీయ విద్యాలయంలో తమ బాబుకి అడ్మిషన్ ఉంటుందని, లేకపోతే తొలగిస్తారని డీఎస్పీకి తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన డీఎస్పీ ఎదుల కిషోర్ పాఠశాల యాజమాన్యంకు ఫోన్ చేసి 30 రూపాయల ఫీజును మాఫీ చేయించి, టిసి ఇప్పించారు. దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు కెవిలో చేర్పించారు. పేద విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసిన డీఎస్పీ ఎదుల కిషోర్ కుమార్‌కు ఈ సందర్భంగా విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.


# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -25:** ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థి పీజీ చదివి ఎందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, జిల్లా వ్యవసాయ శాఖ రైతాంగానికి అత్యంత ముఖ్యమైన విజ్ఞప్తి చేసింది.



పత్రికా ప్రకటన

రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు విన్నపం ఏమనగా, ప్రస్తుత వాతావరణ స్థితులలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున, యూరియా లేదా ఇతర ...వులు ఏవి కూడా ఇప్పుడు వేయకూడదని మనవి.

ఇట్లు

**ఎల్లారెడ్డిపేట, జూలై :25 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని అన్ని మండలాల రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యూరియా లేదా ఇతర రసాయన ఎరువులను పంటలకు వేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.అధిక వర్షపాతం కారణంగా ఎరువులు నీటిలో కొట్టుకుపోయి, వాటి ప్రభావం పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. దీనివల్ల రైతులకు ఆర్థిక నష్టంతో పాటు, పంటలకు ఎరువుల ప్రయోజనం చేకూరదని వివరించారు. కాబట్టి, రైతులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతానికి ఎరువుల వాడకాన్ని నిలిపివేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తర్వాత, వాతావరణ పరిస్థితులను బట్టి ఎరువుల వాడకంపై తదుపరి సూచనలు జారీ చేయబడతాయి. రైతులు ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు చదువు బోధించిన తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 25** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల బాలుర వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వరరావు ఉపాధ్యాయుడిగా అవతారం ఎత్తి విద్యార్థులకు విద్యాబోధన చేశారు ఆయనను విద్యార్థులు వార్డెన్ సత్యనారాయణ వసతి గృహం సిబ్బంది అభినందించారు

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మట్టి అందించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ఎల్లారెడ్డిపేట,జూలై :25 (ప్రజా జ్యోతి న్యూస్)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## బిరుదు సుశీల ను పరామర్శించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్ జులై 25(ప్రజా జ్యోతి)**
స్వర్గీయ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో గాయలకు గురై...హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరుదు సుశీలను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు, ప్రమాదం ఎలా జరిగిందని బిరుదు కృష్ణ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు, ఎమ్మెల్యే విజయరమణారావు వెంట మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ పలువురు నాయకులు ఉన్నారు.

## రజక సంఘం నేతకు సన్మానం

**చొప్పదండి, జూలై 25(ప్రజా జ్యోతి):**




చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మావురపు రాములు ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, నెరుమట్ల మల్లేశం, చుప్ప శ్రీనివాస్, తోడేటి డేవిడ్, పత్తిపాక నరేశ్, గడమల్ల గంగారాం, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# మా సార్ మాకు కావాలి

## డిప్యూటేషన్ పై పంపిన సారును తిరిగి పాఠశాలకు పంపాలి



**ఎల్లారెడ్డిపేట :జులై.25(ప్రజాజ్యోతి)**
పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ కిషన్ దాస్ పేట పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు బదిలీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమై మాట్లాడారు. ఈ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య112 ఉన్నారని, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 97 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మిగతా విద్యార్థులు ప్రీ ప్రైమరీ లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు నలుగురు ఉన్నారని ఇప్పుడు డిప్యూటేషన్ పై ఒక ఉపాధ్యాయుడిని వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడం వల్ల విద్యార్థులు వారి చదువును నష్టపోతున్నారని వాపోయారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ప్రైవేటు పాఠశాలలో నుండి విద్యార్థులను తీసుకువచ్చి ఈ పాఠశాలలో చదివించడం జరుగుతుందని అన్నారు. ఇటు తల్లిదండ్రుల సంకల్పం, గ్రామస్తుల కృషి , ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాలలో విద్యార్థులను చేర్పించినారని ఇప్పుడు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండటం ఇంతమంది విద్యార్థులకు బోధించడం కష్టంగా ఉంటుందని దీంతో విద్యార్థులు తమ చదువులు నష్టపోవడం జరుగుతుందని తల్లిదండ్రులు అన్నారు.గత 12 సంవత్సరాల నుండి విద్యార్థులు లేని ఎంపీపీ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచుకొని పాఠశాలను బతికించుకుంటున్న తరుణంలో నలుగురు ఉన్న ఉపాధ్యాయులలో ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై పంపించడం వల్ల విద్యార్థులు తమ విద్యను నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ప్లే కార్డుల తో నిరసన వ్యక్తం చేశారు.డిప్యుటీషన్ పై వెళ్లిన ప్రశాంత్ అనే టీచర్ ను మళ్ళీ ఇక్కడకు తీసుకురావాలని అప్పటివరకు మధ్యాహ్న భోజనం చేయమని విద్యార్థులు మారం చేయగా వారి తల్లిదండ్రులు నచ్చజెప్పగా మధ్యాహ్న భోజనాలు చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, డీఈవో స్పందించి విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా డిప్యుటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుడిని ఇదే పాఠశాలకు పంపించాలని లేదా వేరే ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయాలని కోరారు..

# త్వరితగతిన క్రిటికల్ కేర్ విభాగం పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - రామగుండం నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 25:**
గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన క్రిటికల్ కేర్ విభాగం పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో నూతన క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పరిశీలించి ఆగస్టు 15 వరకు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో గైనిక్ పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎస్.ఎన్.సి.యూ వార్డు లను, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ ఓపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించామని రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ నిర్ణీత సంఖ్యలో దరఖాస్తులను డిస్పోస్ చేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, డా.రాజు, తహసిల్దార్ ఈశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న
## ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూలై 25:** శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో 48 వారాల పాటు దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 2023-24 సంవత్సరానికి గాను దేశీ శిక్షణ కార్యక్రమంలో ఒక్కో బ్యాచ్ లో 40 మళ్లీ చొప్పున రెండు బ్యాచ్ లలో 80 మంది ఇన్ పుట్ డీలర్లకు మార్చి 15, 2024న శిక్షణ ప్రారంభమైందని అన్నారు. 48 వారాలపాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో ఇన్ పుట్ డీలర్లకు 40 వారాల పాటు తరగతి గదిలో థియరీ నేర్పించడం, 8 వారాల పాటు క్షేత్ర స్థాయి సందర్శనలు కోర్సులో భాగంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఫైనల్ పరీక్ష మార్కుల ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేడు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఇన్ పుట్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.